Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జూన్ 12, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ హైకోర్టులో గ్రూప్1పై విచారణ వాయిదా



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో గ్రూప్1పై తదుపరి విచారణ జూన్ 30కి వాయిదా పడింది. గ్రూప్1 మెయిన్స్ పరీక్ష కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు గతంలో పిటిషన్లు దాఖలు చేశారు. ఆ పిటీషన్లపై హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా పునర్ మూల్యాంకనం(రీవాల్యుయేషన్) చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలన్న పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోర్టులో వాదించారు. అయితే, అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని... నిపుణులతో మెయిన్స్ పత్రాలు మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు.



## కేసీఆర్.. కిషన్‌రెడ్డి

# తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు

- కాళేశ్వరం నిబంధనల ప్రకారమే జరిగిందన్న ఈటల.. దాన్నే సమర్థించిన కిషన్‌రెడ్డి
- మోదీ, అమిత్‌షా మాటలకు భిన్నమైన ఈ ధోరణి దేనికి సంకేతం?
- ఆ ప్రాజెక్టుపై రెండుమూడు రోజుల్లో అన్ని విషయాలూ చెబుతా
- కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ప్రవేశం లేదు
- దిల్లీలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కేసీఆర్, కేటీఆర్, కిషన్‌రెడ్డిల ఆలోచన ఒకటే తీరుగా ఉందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులను వారు అడ్డుకుంటు న్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం విషయంలో విచారణ కమిషన్ ఎదుట ఈటల ఇచ్చిన వాంగ్మూ లం.. కేసీఆర్ వాదనలకు అను గుణంగానే ఉందని, దాన్నే కిషన్ రెడ్డి కూడా సమర్థించడంలో ఆం తర్యమేమిటని సీఎం ప్రశ్నించారు.



## ఓఎంసీ దోషులకు బెయిలు

### గాలి జనార్దనరెడ్డి శిక్ష కూడా నిలిపివేత

#### తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్

ఓఎంసీ కేసులో దోషులైన గాలి జనార్దనరెడ్డి, బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు బుధవారం హైకోర్టు షరతు లతో కూడిన బెయిలు మంజూరు చేసింది. రూ.10 లక్షల వ్యక్తిగత బాండ్‌తోపాటు మరో రెండు పూచీకత్తులు సమర్పించాలంటూ బి.వి. శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, మెఫజ్ అలీఖాన్‌లను ఆదేశించింది. రూ.లక్ష వ్యక్తిగత బాండ్‌తోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులు సమర్పించాలంటూ గనుల శాఖ మాజీ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్‌ను ఆదేశించింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, ఎలాంటి క్రిమినల్ చర్యలకు పాల్పడరాదని షరతు విధించింది. గాలి జనార్దనరెడ్డితోపాటు ఓబుళాపురం మైనింగ్ కంపెనీలను దోషిగా నిర్ధారిస్తూ సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పు అమలును కూడా నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసులో ఏడేళ్ల శిక్ష పడిన ఓఎంసీ దోషులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌లపై విచారించిన జస్టిస్ కె.లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పలు సుప్రీంకోర్టు తీర్పులను ప్రస్తావిస్తూ గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారిస్తూ సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పు అమలును నిలిపివేయకపోతే ప్రజల విశ్వాసం పొంది ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ప్రజలకు సేవలందించలేరని పేర్కొన్నారు. ఇప్పటికే సగానికిపైగా

- మిగతా 2వ పేజీలో



## శాసనసభ సమావేశాల్లోపే విత్తనచట్ట ముసాయిదా

### సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్

వచ్చే శాసనసభ సమావేశాల్లోపు విత్తనచట్టం ముసాయిదాను సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని, విత్తన కంపెనీలను కూడా చట్టం పరిధిలోకి తెచ్చి విత్తనోత్పత్తి రైతులు

- మిగతా 2వ పేజీలో



## జులై చివరి నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

### రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై రక్షణశాఖ అధికారి: మంత్రి ఉత్తమ్

దిల్లీ : జులై చివరి నుంచి అత్యాధునిక పద్ధతుల ద్వారా శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనులను పునఃప్రారంభించబోతున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఈసారి ఈ తవ్వకం పనుల కోసం కేంద్ర రక్షణశాఖకు చెందిన నిపు ణుల సహకారం తీసుకోనున్నట్లు వెల్లడించారు. పనులు మొదలు పెట్టడానికంటే ముందు డెన్మార్క్ నుంచి తెప్పిస్తున్న అత్యాధునిక పరికరాల ద్వారా 44 కిలోమీటర్ల సొరంగమార్గంపై హెలికాప్టర్

- మిగతా 2వ పేజీలో



## త్వరలో ప్రీ ప్రైమరీ స్కూల్స్

### 12 జిల్లాల్లోని 210 పాఠశాలల్లో ప్రారంభిస్తూ ఉత్తర్వులు

#### ఈ విద్యా సంవత్సరం నుంచి మరో 5,651 బడుల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు

#### నేడు పాఠశాలల పునఃప్రారంభం

హైదరాబాద్

వేసవి సెలవులు ముగిశాయి. గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 50 రోజులపాటు ఆటపాటల్లో మునిగిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యాసంవత్సరంలో పాఠశాల విద్యాశాఖలో ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. తరగతికి తగినట్లు అభ్యసన సామర్థ్యాలు సాధిం చేలా.. విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ఈసారి ముందుకు వెళ్తోంది. చిన్నారులను ప్రభుత్వ బడుల వైపు ఆకర్షించేందుకు పూర్వ ప్రాథమిక తరగతులనూ అందుబాటులోకి తెస్తోంది. కృత్రిమ మేధ సాంకేతికత ఆధారంగా పిల్లలకు చదువు నేర్పించే కార్యక్రమాన్ని అమలు చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లోని 210 ప్రాథమిక పాఠశాలల్లో ఈసారి పూర్వ ప్రాథమిక తరగతుల(ప్రీ ప్రైమరీ)ను ప్రారంభిస్తూ విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విద్యార్థులకు సైతం ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందజేస్తారు. మధ్యాహ్న భోజనం కూడా అందిస్తారు. గత విద్యా సంవత్సరం చివరిలో 513 ప్రాథమిక పాఠశాలల్లో బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో కృత్రిమ మేధ సాంకేతికత ఆధారంగా చిన్నారులకు విద్యా బోధన చేసేందుకు కంప్యూటర్ ల్యాబ్‌లను నెలకొల్పింది. ఈసారి మరో 5,651 ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకురా వాలని నిర్ణయించారు. ఒక్కో బడికి ఐదు కంప్యూటర్లతో ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వివిధ అంశాలపై 1.12 లక్షల మంది టీచర్లకు శిక్షణ ఇచ్చారు. 283 కేజీబీవీల్లో ఇంటర్ విద్య

- మిగతా 2వ పేజీలో

## బ్యారేజీల్లో నీటి నిల్వ నిర్ణయం ఇంజినీర్లదే

- తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకనే మేడిగడ్డకు..
- సాంకేతిక సిఫార్సులతోనే సుందిళ్ల, అన్నారం స్థలాల మార్పు
- అవేవీ రాజకీయ నిర్ణయాలు కాదు
- విచారణ కమిషన్ ఎదుట కేసీఆర్ వాంగ్మూలం
- ఆరోగ్యం బాగాలేదని బహిరంగ విచారణ వద్దన్న మాజీ సీఎం
- ఇన్ కెమెరా విచారణ నిర్వహించిన జస్టిస్ ఘోష్

హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నా రం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో ప్రతి పని కూడా ప్రభుత్వం, మంత్రివర్గం ఆమోదంతోనే చేపట్టినట్లు మాజీ ముఖ్యమంత్రి, భారాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాళేశ్వ రం న్యాయ విచారణ కమిషన్‌కు తెలిపారు. బ్యారేజీల్లో నీటి నిల్వ నిర్ణయం ఇంజినీర్లదేనని స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్మాణ ప్రాంతాలను సాంకేతిక బృందమే నిర్ణయించిందని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజి కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ నేపథ్యంలో.. వీటి నిర్మాణాలపై విచారణకు ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట బుధవారం కేసీఆర్ హాజరయ్యారు. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు వచ్చిన కేసీఆర్.. నేరుగా జస్టిస్ పీసీ ఘోష్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను కలిశారు. కమిషన్ బహిరంగ విచారణకు పరిమిత సంఖ్యలో మీడియా ప్రతినిధులను, కమిషన్‌లోని వివిధ విభాగాల ఇంజినీర్లను అనుమతించారు. కానీ 11.45 గంటల సమయంలో కమిషన్ కార్యదర్శి వచ్చి.. కేసీఆర్ జలుబు కారణంగా వ్యక్తిగతంగా విచారణ జరపాలని కోరారని, దీనికి కమిషన్ అంగీకరించినందున అందరూ వెళ్లిపోవాలని సూచించారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు జస్టిస్ పీసీ ఘోష్ అప్పటికప్పుడు

- మిగతా 2వ పేజీలో



### నీటి నిల్వ రాజకీయ నిర్ణయం కాదు

“కాళేశ్వరం అనేది చాలా పెద్ద ప్రాజెక్టు. నాలుగు వేల మంది ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పని చేశారు. అన్నారం, సుందిళ్ల స్థలాల మార్పుపై ప్రమా ణాలకు అనుగుణంగానే టెక్నికల్ టీం నిర్ణయం తీసు కుంది. ఏదీ రాజకీయ నిర్ణయం కాదు. జలాశయాల్లో నీటిని నిల్వ చేయాలనేది సాంకేతికపరమైన నిర్ణయం. రిజర్వాయర్లలో ఎంత మట్టంతో నీటిని నిల్వ చేస్తే పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తరలించవచ్చనేది ఇంజినీర్ల నిర్ణయం” అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి మూలమైన నీళ్ల కోసం కొత్త ప్రాజెక్టులు నిర్మించడానికి వీలుగా నిధుల సమీకరణకు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రా జెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేశాం. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల నుంచి కార్పొరేషన్ రుణాలు తీసు కుంది. రుణాలు ఇచ్చిన సంస్థలు ప్రభుత్వాన్ని గ్యారంటీ అడిగాయి. ప్రాజెక్టు పూర్తయ్యాక వచ్చే రాబడితో రుణా లు చెల్లించాలని నిర్ణయం జరిగింది. ఆదాయం వచ్చే వరకు రుణాల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం బాధ్యత తీసుకుంది” అని కేసీఆర్ వివరించారు.

వాయిస్ టుడే
జనగొంతుక - మనసాక్షి
గురువారం, జూన్ 12, 2025

# ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌కెమెరా విచారణకు నిర్ణయించినట్లు తెలిసింది. 12.05 గంటలకు జస్టిస్ ఘోష్ విచారణ ప్రారంభించారు. సుమారు 50 నిమిషాలు విచారణ జరగ్గా, కమిషన్ 18 ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు మార్పునకు కారణాలు, మూడు బ్యారేజీల నిర్మాణాలకు అనుమతులు, అన్నారం, సుందిళ్ల నిర్మాణ స్థలాల్లో మార్పులు, బ్యారేజీల్లో నీటి నిల్వ చేయమన్నది ఎవరు, కార్పొరేషన్ ఏర్పాటు, రుణాల తిరిగి చెల్లింపులు తదితర ప్రశ్నలను కమిషన్ వేసినట్లు తెలిసింది. ప్రాజెక్టు రీ ఇంజినీరింగ్, తుమ్మిడిహెట్టి నుంచి మార్చాల్సి రావడం, బ్యారేజీల ఎంపిక, వాప్కోస్ అధ్యయనం, కేంద్ర జలసంఘం అనుమతులు తదితర అంశాలతో 'ది లైఫ్ లైన్ ఆఫ్ తెలంగాణ' పేరుతో ఓ నివేదికను కేసీఆర్ కమిషన్‌కు అందజేసినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. జస్టిస్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు వచ్చాయని కేసీఆర్ పేర్కొన్నారు. "ప్రాజెక్టు కోసం కేంద్ర జల సంఘానికి సంబంధించి 11 డైరెక్టరేట్ల నుంచి అనుమతులు తీసుకున్నాం. ప్రాణహిత- చేవెళ్ల సుజల స్రవంతి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించ తలపెట్టిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ వద్ద ఎగువ రాష్ట్రాల వినియోగం పోను 63 టీఎంసీల లభ్యత మాత్రమే ఉన్నట్లు సీడబ్ల్యూసీ చెప్పింది. అక్కడ 165 టీఎంసీల లభ్యత ఉన్నప్పటికీ భవిష్యత్‌లో ఎగువ రాష్ట్రాల వినియోగాన్ని మినహాయిస్తే.. తెలంగాణ సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నీళ్లు చాలని స్థితి. పైగా మహారాష్ట్రలో ఏర్పడుతున్న ముంపు, చాప్రాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం మునక తదితర సమస్యలతో ఆ రాష్ట్రం 152 మీటర్ల వద్ద బ్యారేజీ నిర్మాణానికి ఒప్పుకోలేదు. 148 మీటర్ల వద్ద నిర్మించుకోవాలని సూచించింది. ఈ మట్టంలో అందుబాటులో ఉండేది 48 టీఎంసీలే. 16 లక్షల ఎకరాల సాగు అవసరాలు, తాగు అవసరాలకు ఈ నీళ్లు చాలవు. పైగా తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు కాలువ నిర్మాణానికి బొగ్గు బ్లాకులు అడ్డంగా ఉన్నట్లు తేలింది. దీంతో ప్రాజెక్టుల రీడిజైన్‌లో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చాల్సి వచ్చింది. గోదావరిపై నీటి లభ్యత ఉండే ప్రాంతాలను అధ్యయనం చేసేందుకు అంతర్జాతీయంగా పేరొందిన వాప్కోస్ ద్వారా సర్వేకు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్రం ప్రధానమంత్రికి లేఖ రాసింది. హెలికాప్టర్ ద్వారా లైడార్ సర్వే చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలని రక్షణశాఖ మంత్రిని కూడా కోరడంతో అంగీకరించారు. కేంద్ర జలసంఘం, వాప్కోస్ సంస్థలు కలిసి సర్వే చేసి నివేదిక ఇచ్చాయి. మేడిగడ్డ వద్ద 282.30 టీఎంసీల నీటి లభ్యత ఉందంటూ 230 టీఎంసీలను ఎత్తిపోసుకునేందుకు సీడబ్ల్యూసీ అనుమతులు ఇచ్చింది. వాప్కోస్ సంస్థ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు కూడా సూచనలు చేసింది. అనంతరమే మంత్రిమండలి అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం బ్యారేజీలను చేపట్టింది" అని కేసీఆర్ స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్వహణ బాధ్యతల నుంచి (డిఫెక్ట్ లయబిలిటీ వ్యవధి ముగిశాక) నిర్మాణ సంస్థలు వైదొలగాక.. వాటిని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం.. 2020, డిసెంబరు 28న ప్రత్యేకంగా జీవో 45 విడుదల చేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. నిర్వహణకు ప్రభుత్వంపై ఆధారపడకుండా ఇంజినీర్లే నిధులు కేటాయించుకునేలా రూ. 280 కోట్లు అందుబాటులో ఉంచుతూ.. ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. బ్యారేజీల నిర్వహణకు ఈఈ స్థాయి అధికారిని నియమించినట్లు తెలిపారు. 2017 డిసెంబరు తొమ్మిదిన ముఖ్యమంత్రి వద్ద జరిగిన సమావేశం మినిట్స్ గురించి అడగ్గా.. "ఏం



సమావేశం" అని ప్రశ్నించిన కేసీఆర్.. ఏమీ జవాబు చెప్పలేదని తెలిసింది. కమిషన్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడకుండానే కేసీఆర్ ఇంటికి పయనమయ్యారు.

# కేసీఆర్.. కిషన్‌రెడ్డి ఒక్కటే



దిల్లీ : తాను ఉన్నంతవరకు.. కేసీఆర్ కుటుంబంలో ఎవరినీ కాంగ్రెస్‌లోకి రానివ్వబోనని స్పష్టం చేశారు. దిల్లీకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మాట్లాడిన అనంతరం హైదరాబాద్‌కు పయనమయ్యే ముందు బుధవారం మధ్యాహ్నం తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దిల్లీలో పార్టీ పెద్దలతో గత రెండు రోజులుగా జరిగిన చర్చలు తెలంగాణలో మంత్రుల శాఖల కేటాయింపుపై కాదని, కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ కులగణన నమూనాను కర్ణాటకలోనూ అమలు చేయాలని నిర్ణయించిన అధిష్ఠానం.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపము ఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో పాటు తనను పిలిపించి చర్చిందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను కేటాయిస్తున్నట్లు చెప్పారు. పాత మంత్రులెవరైనా పనిభారం పెరిగిన కారణంగా తమ శాఖలను మార్చమని కోరితే తప్ప వాటి జోలికి పోమన్నారు. ఇంతవరకూ ఏ మంత్రీ ఆ విషయంపై తనను కలవలేదని స్పష్టం చేశారు.

### కులసర్వే ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ

"ఇదివరకు కర్ణాటక ప్రభుత్వం చేసిన కులగణన తెలంగాణ మాదిరి పక్కా ఫార్మాట్‌లో లేదు. కర్ణాటక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి దాని గురించి వివరించడానికి పార్టీ పెద్దలు నన్ను పిలిచారు. మంగళవారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో సుమారు గంటన్నరపాటు దీనిపై మాట్లాడాం. తెలంగాణలో చేపట్టింది కేవలం కుల సర్వే కాదు. కుటుంబాల స్థితిగతులను 360 డిగ్రీల్లో తెలుసుకోవడానికి ప్రయత్నించాం. ఇంటింటికీ తిరిగి 60 రోజుల్లో 96.5% కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లు సేకరించారు. 3.5% మంది ఆ సర్వేలో పాల్గొనకపోవడంతో వారికి మరోసారి అవకాశం ఇవ్వడానికి టోల్‌ఫ్రీ నంబర్లు, ఆన్‌లైన్ వ్యవస్థ, వార్డులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పెట్టి వివరాలు సేకరించే ప్రయత్నం చేశాం. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ చేపట్టి ఎస్సీ, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాం. కులగణన ఆధారంగా ప్రభుత్వపరమైన చర్యల గురించి మదింపు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేశాం. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం ముందడుగు వేస్తాం.

### శాఖల గురించి పార్టీ పెద్దలతో చర్చిస్తే తప్పేముంది?

తాను పార్టీ పెద్దలతో మంత్రి పదవుల గురించి మాట్లాడేందుకు వచ్చి ఉంటే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి, పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి కూడా ఉండేవారు. దానిపై చర్చలేదు కాబట్టే వారెవరూ రాలేదు. మంత్రి పదవుల కేటాయింపు అంశం ముఖ్యమంత్రి అధికార పరిధిలోనిదన్నది వాస్తవమే. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాదు. అందువల్ల శాఖల కేటాయింపు గురించి పార్టీ పెద్దలతో చర్చించడంలో తప్పు లేదు. భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు దిల్లీ పెద్దలతో మాట్లాడకుండానే మంత్రివర్గ విస్తరణలు చేపడుతున్నారా? దిల్లీలో ఉన్న మీడియా ప్రతినిధులు మీ ప్రధాన కార్యాలయం ఉన్న హైదరాబాద్‌కు వార్తలు పంపుతున్నట్లుగానే నేను మా పార్టీ ప్రధాన కార్యాలయం ఉన్న దిల్లీకొచ్చి మాట్లాడుతున్నా. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడేందుకు నేను 500 సార్లయినా ఇక్కడికొస్తా. నా గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్న భారాస నాయకులు ఉదయం లేచిన దగ్గరి నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు ఎందుకు వెళ్తున్నారు? మంత్రుల శాఖల కేటాయింపులో కాస్త ఆలస్యమైతేనే కొందరు పనిలేని నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారు. కేసీఆర్ హయాంలో ఆరునెలలపాటు మంత్రివర్గమే ఏర్పాటు కాలేదన్న విషయం వాళ్లకు గుర్తులేదా? రాష్ట్రంలో కేసీఆర్-కేటీఆర్-కిషన్‌రెడ్డిల ఆలోచన ఒక్కటి కాబట్టే ఎవరూ కులగణన సర్వేలో పాల్గొనలేదు. కేసీఆర్, కేటీఆర్ ఏం చెబితే కిషన్‌రెడ్డి అది చేస్తున్నారు. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందుకెళ్లి అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబితే కిషన్‌రెడ్డి దాన్నే సమర్థించారు. కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ఇదివరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా చెప్పిన మాటలను కూడా కాదని రాష్ట్ర భాజపా నాయకులు కాళేశ్వరాన్ని సమర్థించడం దేనికి సంకేతం? కేసీఆర్ మెట్రో విస్తరణను వ్యతిరేకిస్తే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్‌జోషీలు తమ స్వరాష్ట్ర రాజధానులైన చెన్నై, బెంగళూరులకు మెట్రో ప్రాజెక్టులు తీసుకెళ్తే కిషన్‌రెడ్డి మాత్రం హైదరాబాద్‌కు మెట్రో రాకుండా అడ్డుపడుతున్నారు. రాష్ట్రం నుంచి 8 మంది భాజపా ఎంపీలున్నా ఏనాడూ ప్రధానమంత్రిని కలిసి అభివృద్ధి గురించి అడిగిన పాపాన పోలేదు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రాజెక్టుల వివరాలు ప్రధాని నాకు అందించిన వెంటనే అన్నింటినీ పరిష్కరించాను. బీబీనగర్ ఎయిమ్స్ సమస్యను కేంద్రమంత్రి నడ్డా నా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ఆగమేఘాల మీద పరిష్కరించాను. ఏ ముఖ్యమంత్రీ ఇంత వేగంగా స్పందించలేదని ఆయన నన్ను ప్రశంసించారు కూడా. కానీ కిషన్‌రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర ప్రాజెక్టులపై ఆయన దిల్లీలోనో, హైదరాబాద్‌లోనో ఎందుకు సమీక్ష నిర్వహించరు? కావాలంటే నేను యంత్రాంగాన్ని తీసుకుని దిల్లీకి వస్తా. లేదా.. హైదరాబాద్ సెక్రటేరియట్‌లోనే ఏర్పాట్లు చేస్తా. ఆటోమేటిక్‌గా వచ్చే నిధులను తన ఘనతగా చెప్పుకోవడం తప్ప, కిషన్‌రెడ్డి స్వయంగా ప్రయత్నించి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదు. రాష్ట్రానికి అతిపెద్ద సమస్య కిషన్‌రెడ్డే" అంటూ సీఎం విమర్శించారు.

### తెలంగాణ దుష్మన్‌లను కాంగ్రెస్‌లోకి రానివ్వం

కేసీఆర్ కుటుంబమంతా కొరివి దయ్యాలే. తెలంగాణకు తీరని ద్రోహం చేసిన ఆ కుటుంబంలో ఎవరికీ నేనుండగా కాంగ్రెస్‌లోకి ప్రవేశం ఉండదు. ఈ మాట రాసిపెట్టుకోండి. కవిత లేఖ ఒట్టి డ్రామా. వారి గురించి ప్రజలెవరూ మాట్లాడుకోవడంలేదన్న భయంతోనే లేఖ పేరుతో డ్రామా ఆడారు. కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న కవిత.. తన తండ్రి కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తుంటే, ఆ దయ్యాలతో పాటే ఆమె కూడా ఉన్నారు. చట్టబద్ధంగా ఏర్పాటు చేసిన కమిషన్లు పిలిస్తే దాన్ని కక్ష సాధింపు అని చెప్పడంలో అర్థం లేదు. కాళేశ్వరంలో జరిగిన విషయాల గురించి నేను 2రోజుల్లో విలేకర్ల సమావేశం పెట్టి అన్ని వివరాలూ చెబుతా. ఇదేమీ కమిషన్‌ను ప్రభావితం చేయడం కిందికి రాదు. కమిషన్ స్వతంత్రంగా పనిచేస్తుం ది. దానికి, ప్రభుత్వానికి సంబంధం లేదు. మా దగ్గర ఉన్న రికార్డుల ఆధారంగా మా వాదనను ప్రజలకు వినిపిస్తాం. కేసీఆర్ తన మంత్రివర్గంలో 13 మంది అగ్రవర్ణాల వారికి స్థానం కల్పించి.. 40% జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కలిపి కేవలం 3 పదవులిచ్చారు. కానీ మేం ఎస్సీలకు నాలుగు మంత్రి పదవులు, ఒక స్పీకర్ పదవి కేటాయించాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, ఒక డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చాం. రాష్ట్రంలో 29 మంత్రిత్వశాఖల్లో ముఖ్యకార్యదర్శు లు, కార్యదర్శుల పదవుల్లోనూ 80% మంది బలహీనవర్గా లకు చెందినవారే ఉన్నారు. సామాజిక న్యాయం అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.



## సర్కారు బడుల్లో పూర్వ ప్రాథమిక విద్య

వరకు అందిస్తుండగా ఈసారి నుంచి మరో 120 కేజీబీవీల్లో ఇంటర్ అందుబాటులోకి రానుంది. దానివల్ల 7,680 సీట్లు కొత్తగా రానున్నాయి. అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేథమేటిక్స్(స్టెమ్) విద్యను అందుకునేందుకు వీలుగా టీ-స్టెమ్ ల్యాబ్‌లను నెలకొల్పుతున్నారు. 6-10 తరగతుల విద్యార్థులు వాటి ద్వారా ఆన్‌లైన్‌లో ఆ సబ్జెక్టులను మరింత లోతుగా నేర్చుకోవచ్చు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి ఐదో తరగతిలో 51,408 సీట్లకు నిర్వహించిన ప్రవేశాలు మే నెలాఖరు నాటికే పూర్తయ్యాయి. 6, 7, 8, 9వ తరగతుల్లోని బ్యాక్‌లాగ్ ఖాళీలూ భర్తీ అయ్యాయి. హైదరాబాద్ కంటోన్మెంట్ తిరుమలగిరి మడ్‌ఫోర్ట్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బుధవారం ప్రదర్శన చేపట్టారు. సిబ్బంది డప్పు కొడుతూ గురువారం నుంచి పిల్లల్ని బడికి పంపాలని తల్లిదండ్రులను కోరారు.



## జులై చివరి నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

ద్వారా ఎలక్ట్రోమాగ్నెటిక్, లైడార్ సర్వే నిర్వహించి భూమిలోపలి పొరల్లో ఉన్న పరిస్థితులన్నింటిపై అధ్యయనం చేయించబోతున్నట్లు తెలిపారు. ఈ సొరంగమార్గం భవిష్యత్తు కార్యాచరణపై కేంద్ర రక్షణశాఖ అధికారులతో చర్చించిన తర్వాత బుధవారం దిల్లీలో తెలంగాణభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. "సొరంగంలో ప్రమాదం జరిగిన తర్వాత పనులను ఎలా కొనసాగించాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి 8 మంది నిపుణులతో కమిటీ వేశాం. వారి సూచనలతో ఇబ్బందుల్లేకుండా పనులు కొనసాగించడానికి కేంద్ర రక్షణశాఖ సాయం కోరాం. ఇదివరకు రోహ్‌తంగ్, జోజిలా సొరంగమార్గాల నిర్మాణం చేపట్టిన కర్నల్ పరీక్షిత్ మెహ్రాను రెండేళ్లపాటు రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై పంపడానికి రక్షణశాఖ అంగీకరించింది. ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో జలవనరులశాఖ ప్రత్యేక కార్యదర్శి హోదాలో సొరంగమార్గాల నిర్మాణాలను పర్యవేక్షిస్తారు. ఎస్ఎల్‌బీసీతోపాటు, ఇతర ప్రాజెక్టుల్లో ఉన్న సొరంగ తవ్వకాలనూ చూస్తారు. అలాగే సరిహద్దు రహదారుల సంస్థ మాజీ డైరెక్టర్ జనరల్, ఇంటర్నేషనల్ రోడ్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా ఉన్న జనరల్ హర్పాల్‌సింగ్ గౌరవ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వానికి ఉచితంగా సేవలు అందించబోతున్నారు. మరోవైపు సొరంగ తవ్వకం పూర్తయిన 35 కిలోమీటర్లతోపాటు, మిగిలిన 9 కిలోమీటర్లపై జులై 12 నుంచి వారం పాటు సర్వే నిర్వహిస్తాం. ఇందుకోసం తక్కువ ఎత్తులో ఎగిరే హెలికాప్టర్లు కావాల్సి ఉన్నందున ఇండియన్ ఎయిర్‌ఫోర్సు, పవన్‌హన్స్ సాయం కోరాం. ఈ సర్వేకు రూ.2కోట్లకు మించి ఖర్చుకాదు. ఈ మొత్తం కార్యకలాపాలను భూగర్భశాస్త్రంలో అపార అనుభవం ఉన్న నార్త్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ తివారీ సమన్వయం చేస్తారు. సురక్షితంగా తవ్వకాలు జరపడానికి అత్యాధునిక యంత్ర పరికరాలను ఉపయోగించబోతున్నాం. ఇది టన్నెల్ బోరింగ్ మిషన్‌కు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. రెండువైపుల నుంచి పనులు చేస్తూ 2 ఏళ్లలో మొత్తం టన్నెల్ తవ్వకం పూర్తిచేసి నల్గొండ జిల్లాలోని 3.4 లక్షల ఎకరాలకు నీరివ్వాలనేది లక్ష్యం. పనులన్నీ ఇదివరకు నిర్ణయించిన రూ.4,500 కోట్ల అంచనాల పరిధిలోనే ఉంటాయి" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఓఎంసీ దోషులకు బెయిలు

శిక్ష అనుభవించిన నేపథ్యంలో అన్ని అంశాలను, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని గాలిని దోషిగా నిర్ధారిస్తూ సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేయడంతోపాటు బెయిలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజగోపాల్, బి.వి. శ్రీనివాసరెడ్డిల వయసు, ఆరోగ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని బెయిలు మంజూరు చేస్తున్నామన్నారు. అంతేగాకుండా దోషులు కేసు విచారణ సందర్భంగా బెయిలు పొందినప్పుడు షరతుల ఉల్లంఘనకు పాల్పడలేదని, విచారణకు సహకరించలేదన్న ఆరోపణలు లేవని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని దోషులకు బెయిలు మంజూరు చేస్తున్నామన్నారు.

### శాసనసభ సమావేశాల్లోపే విత్తనచట్ట ముసాయిదా

నష్టపోయిన సందర్భాలలో ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేటాయింపుల మేరకు ఎరువులు సరఫరా చేయకపోవడంపై ఎరువుల కంపెనీల ప్రతినిధులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలం సీజన్‌లో ఎరువులు, విత్తనాల పంపిణీపై బుధవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాలోను ఈ నెలకు సరిపడా ఎరువులనే కాకుండా, వచ్చే నెలకు అవసరమయ్యే వాటిని కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ చేయాలి" అని సూచించారు. ధరల లోటు చెల్లింపు పథకంపై అధ్యయనం: పత్తి కొనుగోళ్లలో మద్దతు ధర స్థానంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ధరల లోటు చెల్లింపు పథకం(ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్ స్కీం)పై అధ్యయనం చేయాలని, దాని వల్ల కలిగే లాభనష్టాలను నివేదించాలని మార్కెటింగ్ శాఖ సంచాలకుడిని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై బుధవారం ఆయన అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన నేపథ్యంలో 19న నీతి ఆయోగ్ సమావేశం నిర్వహిస్తున్నందుకు అంతకంటే ముందే నివేదిక రూపొందించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు కొహెడ మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టి వచ్చే మామిడి సీజన్ వరకు రైతులకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారం



## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విచారణల పేర వేధింపులు.... రాజకీయ కక్ష సాదింపులు....

కూకట్ పల్లి: జూన్ 11(వాయిస్ టుడే): ప్రపంచంలోనే ఓ అత్యద్భుత లిఫ్ట్ ఇరిగేషన్ టెక్నాలజీగా పేరుగాంచిన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, లోపాయికర ఒప్పందాలు కనిపెట్టేందుకు విజిలెన్సు రంగంలోకి దించింది. లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తర ప్రాజెక్టును కేసీఆర్ హయాంలో నిర్మించగా దానిలో అక్రమాలు జరిగాయని, అప్పటి పాలకులే దీనికి కారణమనే అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబంపై వక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రచారంలోకి తీసుకొస్తోంది. అందుకని ఆ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న అధికారులు, సిబ్బందిని వరుసబెట్టి విచారణలకు పిలుస్తోంది. అధోకారంల నుండి మాజీ మంత్రులు ఈటెల రాజేందర్, హరీష్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను జస్టిస్ పీసీ ఘోష ముందు కేటీఆర్ వివరిస్తారని విచారలో వివరిస్తారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.

కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బూరుగుల రామకృష్ణారావు భవన్ వద్ద విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సంఘీభావం తెలిపేందుకు కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ నియోజకవర్గ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు, పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నేడు సుభిక్షంగా పంటలు పండిస్తున్నారంటే అది కాలేశ్వరం ప్రాజెక్టు పుణ్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేయడం కేసీఆర్ చేసిన తప్పా అంటూ ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని, నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న నినాదంతో కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు దీటుగా సమాధానం కేసీఆర్ ఇస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగిత్తిపోయారని, ప్రాణాలకు తెగించి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లలోనే అగ్రగామి రాష్ట్రంగా అన్ని విభాగాల్లోనూ జాతీయస్థాయిలో పురస్కారాలు తెచ్చే విధంగా కేసీఆర్ తీర్చిదిద్దితే.. నేడు కాంగ్రెస్ పార్టీ ఆ వైభవాన్ని అంతా అనగదొక్కడమే కాకుండా పూర్తిగా అసత్య ఆరోపణలు చేస్తూ కేసీఆర్ ను ఇబ్బంది పెడుతుందని, దీనికి తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా... కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, సబియాగౌ సుద్దిన్, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ను ప్రారంభించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ స్వీట్ హౌస్ నిర్వాహకులను అభినందించారు..ఈ కార్యక్రమంలో షేక్ జాంగిర్, అనిఫ్ ఫాతీమ, సయ్యద్ ఖాజా మీయ,బోరరాం, కిషోర్, వైష్ణవ్,మహమ్మద్ తౌఫిక్, మహమ్మద్ రజాక్, మోటే శ్రీనివాస్,మహమ్మద్ షాకీర్, సూర్వి భారత్ గౌడ్,రామకృష్ణ రెడ్డి, అఖిల్ సాయి గౌడ్, హీరలాల్, మనోహర్, దినేష్ పాటు తదితరులు పాల్గొన్నారు..



## నూతన ఎ . ఎమ్ . ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపుర్ జూన్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపుర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలో పీపీ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్ కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎ . ఎమ్ . ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, జై రామ్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ బుచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, గణేష్ మరియు గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ పాల్గొన్నారు.

## కేసీఆర్ సార్ సంఘీభావంగా బీఆర్‌కే భవన్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ




కుత్బుల్లాపూర్ జూన్ 11 (వాయిస్ టుడే): కమీషన్ విచారణ అనంతరం బంజారా హిల్స్ నంది నగర్ లోని నివాసానికి చేరుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

## కొత్త ఆటో రిక్షాల పర్మిట్ల సడలింపు హర్షణీయం

### తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డైవర్స్ యూనియన్స్ జేఏసీ



హైదరాబాద్: జూన్ 11:( వాయిస్ టూ డే): జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 65 వేల ఆటో రిక్షా పర్మిట్లు జారీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డైవర్స్ యూనియన్స్ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది.ఈ మేరకు హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ కన్వీనర్బి.వెంకటేశం, ఎస్.అశోక్, సిహెచ్. జంగయ్య,ఎండి.ఒమర్ ఖాన్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు అనేకమైన ఆందోళనలు చేసిన పిదప రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆటో రిక్షా పర్మిట్లు జారీకి అనుమతి ఇవ్వడంజరిగిందన్నారు.వంద శతం పెరిగిన ఇంధన చార్జీలకుఅనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చినరూ.12.000/- ఆర్థిక సహాయం,ఆటో రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఓలా, ఊబర్, రాపిడోల నుండి డ్రైవర్లను రక్షించడానికి ప్రభుత్వమే ఒక యాప్‌ను రూపొందించడం వంటివి తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని మిగితా డిమాండ్లను కూడా త్వరలోపరిష్కరించాలని బి.వెంకటేశం కోరారు. ఈ కార్యక్రమంలో వి.ప్రవీణ్,లింగం వి.మారయ్య, మహేష్, పి.శ్రీకాంత్, అజయ్‌బాబు, ఎం.ఎ.సలీం, నజీర్, రఫీక్ పి.రాంరెడ్డి,పి. యాదగిరి,మీర్జా రఫాత్ బేగ్,ఎస్.కె.పి. జమ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

### కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లిబీ జూన్ 11(వాయిస్ టుడే) : కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ కు కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 44 సంవత్సరాల క్రితం నిర్మించిన కబీర్ నగర్ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకి చేరి కూలిపోయే పరిస్థితుల్లో ఉందని వెంటనే నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. మూసాపేట్ జోనల్ కమిషనర్ ఆఫీస్ నుండి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ముందు నుండి కూకట్ పల్లి బస్సు డిపో నాలా వరకు వరద నీటి కాలువకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు. కబీర్ నగర్ నాలా విస్తరణ మూలంగా కొన్ని కుటుంబాలకు అప్రోచ్ రోడ్డు లేకుండా పోయిందని, వెంటనే నాలా పైకప్పు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.





## బంగారు మైసమ్మ దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- బుధవారంరోజు రామంతపూర్ డివిజన్ లోని ఆర్టీసీ కాలనీలో శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 18వ వార్షికోత్సవ సందర్భంగా రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు , పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్పొరేటర్ ని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, అదేవిధంగా ప్రజలు కూడా ఆనందంతో ఈ సంవత్సరం పండుగలు ఘనంగా జరుపుకోవాలని ఆమె అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జెట్ట జ్ఞానేశ్వర్ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు ఎంపిర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్టా జ్ఞానేశ్వర్ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని వారు తెలిపారు.



## కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్ జూన్ 11 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు తోడ్పడాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, న్ ఎం సి మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అంజాద్ పాల్గొన్నారు.



## బాపు వెంటే మేము.....

### గులాబీ దళపతికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నుంచి భారీగా తరలిన బిఆర్ఎస్ సైన్యం

కుత్బుల్లాపూర్ జూన్ 11(వాయిస్ టుడే): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ గోష్ కమీషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవనున్న నేపథ్యంలో గులాబీ దళపతి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బిఆర్కే భవన్ కు తరలివెళ్లగా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఆర్కే భవన్ వరకు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట - అంగన్వాడీ బాట

జూబ్లీహిల్స్ 11 మార్చ్( వాయిస్ టుడే ) : రహేమత్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన చైల్డ్ మహిళలు, పిల్లలు, వికలాంగులు & సీనియర్ సిటిజన్లు (Women, Children, Disabled & Senior Citizens) డైరెక్టర్ నిర్మల క్రాంతి వెస్లీ.. రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి .. డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అక్కేశ్వర్ పాల్గొన్నారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లు పైబడిన చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు.అంగనవాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు.. పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల కుటుంబ సభ్యులు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి: ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ 11 జూన్ (వాయిస్ టుడే): నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతీ మున్సిపాలిటీలోనూ, డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రోజు వారు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రూ.7 కోట్ల 30 లక్షలతో వార్డ్ 2,3,5,6,7,13 మరియు 14 వార్డ్ లలోని హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్టి కాలనీ నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వైడనింగ్ పనులకు వారు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరంతర ప్రక్రియ



రాజేంద్రనగర్ జూన్ 11 (వాయిస్ టుడే ): అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్లో రూ. 5 కోట్ల 81 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు వెడల్పు పనులకు ఆయన శకుస్థాపనలు చేశారు 12 వార్డ్ TGPA వద్ద,6వార్డ్ సన్ సిటీ బాలాజీ పాపాలల్ వద్ద UGD,1వార్డ్ లోని తిరుమల హిల్స్, శ్రీనివాస నగర్, ఇంద్రారెడ్డి కాలనీలో, విగ్నేశ్వరా కాలనీ, KK నగర్ ఫేస్-2, వెంకటేశ్వర కాలనీ, శివా సాయి నగర్,1 &2, విష్ణుప్రియ కాలనీ లలో యు సి డి ( UGD,) (VDCC) వి డి సి సి పనులకు ఆయన శకుస్థాపనల్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు.. బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామన్నారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు విచారణ జరిపి అర్హులకు అందజేస్తున్నాం

### - ఉప్పల్ ఏసిఎస్ఓ అధికారిణి సంధ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు విచారణ జరిపి అసలైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్నామని ఉప్పల్ ఏసిఎస్ఓ అధికారిణి సంధ్య తెలిపారు. బుధవారం" వాయిస్ టుడే ప్రతినిధి"తో ఆమె మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం నియోజకవర్గంలోని కాప్రా, అల్వాల్,ఉప్పల్,మల్కాజ్గిరి సర్కిల్ నుండి 27 వేల 24 కొత్త అప్లికేషన్లు మీసేవ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో 5690 రేషన్ కార్డులు రేషన్ కార్డులు అప్రూవల్ అయ్యాయని ఆమె పేర్కొన్నారు. వీరికి మూడు నెలల తర్వాత రేషన్ అందజేస్తామని ఆమె తెలిపారు. మిగతా అప్లికేషన్లలో రిజెక్టు అయినవి 706, ఇన్స్పెక్టర్ల వద్ద 19,333, ఏసీఎస్ ఓ వద్ద 64, డీఎస్ఓ వద్ద 1231 పరిశీలనలో ఉన్నాయన్నారు. తమ నియోజకవర్గ సర్కిల్ పరిధిలలో 1 లక్ష 84వేల 801 రేషన్ కార్డులు ఉన్నాయని వారందరికీ సకాలంలోనే రేషన్ బియ్యాన్ని, ఇతర సరుకులను, సరైన సమయంలో అందజేస్తున్నామని ఆమె వివరించారు. నూతన రేషన్ కార్డులు ఇవ్వడంలో అన్ని విధాలుగా పరిశీలన చేసి అసలైన లబ్ధిదారులకే రేషన్ కార్డులు అందజేస్తున్నామని ఆమె తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ సరుకులను సరైన సమయాలలో రేషన్ డీలర్లు అందజేయాలని, రేషన్ వినియోదారులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని, రేషన్ డీలర్లు రేషన్ కార్డు హోల్డర్లను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

# ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు సంక్షేమ పథకాల అమలు కోసం జూన్ 17న రజకుల మహాధర్నా

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య



హుజూర్ నగర్ జూన్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మంగళవారం రోజు హుజూర్ నగర్ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 17 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రజక వృత్తిదారుల ధర్నా కరపత్ర ఆవిష్కరణ జరిగింది. హుజూర్నగర్ పట్టణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక అవతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ.. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల ఉచిత విద్యుత్తు పథకం పెండింగ్ (బకాయిలు) కరెంటు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంట్లోళ్ళ వేధింపులను ఆపాలని, అధిక బిల్లులను రద్దు చేయాలని,ఈ పథకాన్ని కేటగిరీ ఎల్ టి-2 నుండి ఎల్ టి-4 కేటగిరీకి మార్చాలని అలాగే మోడ్రన్ దోభీఘాట్లు నిర్మించాలని,, ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. . కానీ గత సంవత్సర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించటం లేదు. అట్టి పెండింగ్ బిల్లులు వేలాదిగా పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో తక్షణమే బిల్లులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు. కనుక రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. నేడు సరాసరిగా ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు బిల్లులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి (జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని జూన్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా జరుగుతుంది,పలుమార్లు వృత్తిదారుల సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది అయినా ప్రభుత్వం రజకుల సమస్యలను పెడచెవిన పెడుతున్నారు. కావున ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ కోరుట్ల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్టు శ్రీనివాస్, హుజూర్నగర్ పట్టణ లాండ్రీ అసోసియేషన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య, ఉపాధ్యక్షులు అలవాల అంజి, ప్రధాన కార్యదర్శి ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్, ఇందిరల పిచ్చయ్య సహాయ కార్యదర్శి, నరసింహారావు కోశాధికారి, చిలకరాజు సైదులు, పూసపాటి నరసింహారావు, పగిళ్ల నారాయణ, దుగ్గి నరసింహారావు, కోరుట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రజకుల ప్రధాన డిమాండ్లు

ఉచిత కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలి. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు 50 సంవత్సరాల పింఛను పథకం రజక ప్రమాద భీమా పథకం 94 జీవో ప్రకారం పట్టణాల్లో మోడ్రన్ ధోబిఘాట్ లో నిర్మాణం ప్రారంభం రాజీవ్ యువశక్తి సబ్సిడీ రుణాలు అందరికీ ఇవ్వాలి.



## దూపదీప నైవేద్య అర్చక సంఘం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ లకు పాలాభిషేకం

అబిడ్స్, జూన్ 11 (వాయిస్ టుడే): దూపదీప నైవేద్య పథకం ద్వారా పేద అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించడం పట్ల దూపదీప నైవేద్య అర్చక సంఘం ధన్యవాదాలు తెలిపింది. ప్రతి నెల 10 వేల చొప్పున ఎంపిక చేసిన దేవాలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయనున్నందుకు సంఘం అధ్యక్షుడు దౌలతబాద్ వాసుదేవ శర్మ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ అబిడ్స్ బొగ్గులకుంటా లోని దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కొండా సురేఖ చిత్రపటలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ శర్మ మాట్లాడుతూ... అర్చకుల సంక్షేమం కోసం , వారి జీవితాల్లో వెలుగును నింపేందుకు , వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత 18 ఏళ్ల క్రితం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ దూపదీప నైవేద్య పథకాన్ని ప్రారంభించారని... ఇప్పుడు ఆ పథకాన్ని 10 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అర్చకులకు అభ్యున్నతికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తాము అండగా ఉంటామని వాసుదేవ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ , కోశాధికారి హరి కిషన్ శర్మ , కన్వీనర్ శ్రీ రంగం గోపికృష్ణమాచార్యులు , అన్ని జిల్లాల అధ్యక్షులు , కార్యదర్శులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



హుజూర్ నగర్ జూన్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, హుజూర్నగర్ పద్మశాలి భవన్, మట్టపల్లి అఖిలభారత పద్మశాలి అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ కన్వీనర్ చిలువేరు అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ పట్టణంలో పద్మశాలి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి సంగం పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి కుటుంబాల్లో పేదవారిని గుర్తించి ప్రభుత్వ నుండి పూర్తి సహకారం అదేవిధంగా నూతన కమిటీ ద్వారా కృషి చేస్తామన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్. ఉపాధ్యక్షులుగా. దీకొండ వెంకటేశ్వర్లు. గుర్రం శ్రీనివాస్ .సంగిశెట్టి వెంకటేశ్వర్లు .కల్వకుంట్ల సైదులు. కొండ రాజేంద్రప్రసాద్. కార్యదర్శులుగా చిన్నం నవీన్. సంగు మల్లేష్ .ముషిని వెంకటేశ్వర్లు .పులిపాటి కిషోర్ గజవెల్లి వెంకటేశ్వర్లు .ముషం రవికుమార్. సహాయ కార్యదర్శులుగా ముశిని రామయ్య .కొండ హరీష్ అనబత్తుల కృష్ణమూర్తి .దుస్సా శ్రీనివాస్ గండూరి రాజు .గుండేటి వినయ్. గుగ్గిళ్ళ శ్రీనివాస్. ప్రచార కార్యదర్శిగా పిండిపోలు కోటేశ్వరరావు. గౌరవ అధ్యక్షులుగా దీకొండ లక్ష్మీనారాయణ. గౌరవ సలహాదారులుగా భవన నిర్మాణ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి..

**నకిలీ విత్తనాలను అరికట్టాలి...**

**రైతులకు రైతు భరోసా అందజేయాలి..**

**కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో పరస్పర ఆరోపణలతో కాలయాపన...**

**రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ...**

**ప్రాజెక్టులు పూర్తి చేయాలి...**

**ఖాళీ ఖజానా పేరుతో హామీలకు మంగళం..**



సూర్యాపేట/హుజూర్నగర్: జూన్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కోరారు. బుధవారం స్థానికంగా జరుగుతున్న సిపిఎం పార్టీ మూడు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొని అనంతరం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి 18 మాసాలు గడిచిపోతున్నప్పటికీ నేటి వరకు హామీలు అమలు జరగలేదని ఆరోపించారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. మిగిలిన అన్ని హామీలు అమలు చేయాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం నకిలీ విత్తనాలను అరికట్టాలని నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందజేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కోరారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. నేటి వరకు ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. మిగిలిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన కోరారు. పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగిస్తామని తెలిపారు. ఇజ్రాయిల్ గాజా పై జరుగుతున్న దాడుల విషయంలో ఈనెల 17వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అబ్బాస్ నెమ్మది వెంకటేశ్వర్లు యాదగిరిరావు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాగారపు పాండు దుగ్గి బ్రహ్మ%శీ% ములకలపల్లి రాములు సైదులు గోపి పట్టణ సిపిఎం కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి సైదులు నగేష్ పోసనబోయిన హుస్సేన్ బాలు నాయక్ తంగెళ్ల వెంకట చంద్ర శీలం శీను యోనా మురళి వీరమల్లు వీరస్వామి త్రివేణి షంబయ్య వీరబాబు వెంకటి వేణు కిషోర్ కుమార్ వీరబాబు శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ..

రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ మొదటిసారి హుజూర్నగర్ కు వస్తున్న సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 12 జూన్ 2025

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నాయిని

**3500 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కలను సాకారం చేస్తాం**

**ప్రజల నమ్మకానికి న్యాయం చేయగలిగే నాయకత్వమే మా పాలన**



హనుమకొండ, వాయిస్ టుడే: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలసి నియోజకవర్గంలోని 11 వ డివిజన్ రంగంపేటలో ఫాతిమున్నీసా మరియు 29 వ డివిజన రామన్నపేట లో టూంగుటూరి శ్రీదేవి కి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే నాయిని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతో ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు. ఇది ఓటువేసిన ప్రజలకు రుణం తీర్చుకునే తరుణమని వారి ఆశల్ని వమ్ము చేయకుండా 3500 మంది పేదలకు ఇండ్లు అందించాల్సిన బాధ్యత నా భుజాలపై ఉందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్ పశ్చిమలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధి పనులను మేము వేగంగా పూర్తిచేస్తున్నామని.. రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మౌలిక వసతులు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామనీ అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే నాయిని వివరించారు.

అనంతరం పోతన నగర్ ప్రాంతంలో వరద నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం 75 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి మౌలిక సమస్యకు సమాధానంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు. నాపై చూపిన విశ్వాసాన్ని వ్యర్థం చేయబోనని, ప్రతి ఓటును అభివృద్ధి పనిగా మలచే కృషి చేస్తున్నామన్నారు. ప్రజల ఆశయాలు నెరవేర్చేవరకు విశ్రమించం అని ఎమ్మెల్యే నాయిని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. మరియు అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణి

కాజీపేట, వాయిస్ టుడే: మాట ఇచ్చి తప్పని పార్టీ కాంగ్రేస్ పార్టీ.. పేదోడికి అండగా నిలిచేది రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు వస్కుల శంకర్ తెలిపారు. బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం లోని 46 డివిజన్ మడికొండలో వస్కుల శంకర్ ఆధ్వర్యంలో పలువురికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, సీనియర్ నాయకులు గుర్రం జ్యోతి అమర్ నాథ్, ఆర్.పి విజయ్, డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు శివ, నాగరాజు, వినయ్, బిక్షపతి, కృష్ణ, బాబు, సుమన్, కార్తీక్ పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**


తొర్రూరు, జూన్ 11 వాయిస్ టుడే : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పి ఆర్ సి ని ప్రకటించాలని, పెండింగ్ 5 డి. ఏ. లకు 1 ప్రకటించడం సరైనది కాదని, మిగిలిపోయిన 317 జీవో బాధితులకు తగు న్యాయం చేసి వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్లే విధంగా చూడాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, లేకపోతే ఉద్యమమే శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, పెద్ద వంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, నర్సింహులపేట మండల అధ్యక్షులు మహాదేవుని వీరేశం, దంతాలపల్లి మండల గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, ఎనగాండ్ల నాగిరెడ్డి, కుందారపు బాలలింగం మొదలగు వారు పాల్గొన్నారు.

## ఫలించిన అల్లం సార్ సైన్యం కృషి

**హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ**

**కలెక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన డీఈవో వాసంతి**

**యూనియన్ జిల్లా కమిటీని అభినందించిన జర్నలిస్టులు**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హన్మకొండ జిల్లాలో వివిధ ప్రచార, ప్రసార మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సర్క్యులర్ జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలకు స్పందించిన డీఈఓ వెంటనే సర్క్యులర్ జారీ చేశారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతి లకు %ఖఔజీ (న%-143) హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం ప్రశాంత్, తాళ్ళపల్లి వేణుగోపాల్, యూనియన్ నాయకులు పొగాకుల అశోక్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు గోకారపు శ్యాం కుమార్, బొడిగే శ్రీనివాస్, యూనియన్ జిల్లా కమిటీ నాయకులు సత్యనారాయణ, బత్తిని రాజేందర్, నలీందర్, రాజన్న, సతీష్, ఆదర్శ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.




## పెరుకవాడ అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట ,అంగన్వాడి ఆట కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 11 : అండర్ రైల్వే గేట్ 33,వ డివిజన్ పెరుక వాడ అంగన్వాడీ సెంటర్ లో బుధవారం అమ్మ మాట , అంగన్వాడీ అట కార్యక్రమాన్ని సూపర్వైజర్ పెరుమాండ్ల ఆశా దేవి నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా ఫ్రీ స్కూల్ తల్లిదండ్రులకు పిల్లలు పుష్పాలు అందించి స్వాగతం తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి సెంటర్ నిర్వహించే కార్యక్రమాల టైం టేబుల్ అలాగే వర్క్ బుక్స్ అసెస్మెంట్ కార్డుల ప్రాముఖ్యత గూర్చి చెప్పడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సర్వేతో ముఖభివృద్ధి ఏ విధంగా ద్రోహద పడుతుందో తెలపడం జరిగింది. మూడు సంవత్సరాల పిల్లల ఇండ్ల ను సందర్శన చేసి వారి వివరాలు అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవడం జరిగింది. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రి స్కూల్ సర్టిఫికెట్ ఇచ్చి గవర్నమెంట్ స్కూల్లో చేర్పించి,అనంతరం తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలు అమ్మ మాట అంగన్వాడి అట ర్యాలీ నీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భవాని, గవర్నమెంట్ టీచర్ కళావతి, ఆశా వర్కర్ ప్రమోద, గర్భిణీలు రవళి,రాజేశ్వరి, వరలక్ష్మి,శ్రావణి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి: కలెక్టర్ ప్రావీణ్య

**ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు వస్తాయి**

**ములుకనూరులో కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన**

హనుమకొండ, వాయిస్ టుడే: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మండల తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కనక లక్ష్మీ అనే మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ ను ఎక్కడినుండి తీసుకువస్తున్నారు, ఎంత ఖర్చు అయింది, మహిళా సంఘంలో ఉన్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘంలో తీసుకున్న డబ్బులతో ఇంటి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్నట్లు లబ్ధిదారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు వస్తాయి కాబట్టి త్వరగా నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో మండలంలో ప్రైస్ కమిటీ ఉండాలని, మేస్త్రీలతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు సిద్ధార్థ నాయక్, రవీందర్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం చేయాలి

**- ముక్కెర రాజు (తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)**



హుజురాబాద్ జూన్ 11 (వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమ కళాకారులకు న్యాయం జరగాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రచయిత, గాయకుడు నేర్నాల కిషోర్ లు కోరారు. మంగళవారం హుజురాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అనేక మంది ఉద్యమ కళాకారులు కనుమరుగు కావాల్సి వచ్చిందని, వారు అర్హత ఉన్నా సరైన గుర్తింపు రాక ఉద్యోగాలు లేక బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని ఉద్యమ కళాకారులకు న్యాయమైన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం కరీంనగర్ కేంద్రంగానే బలపడిందని, అందుకే జూన్ 15న ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కరీంనగర్ కళాభారతిలో 'పాటల పల్లకిలో 12 గంటలు' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుజురాబాద్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కళాకారులు చక్రాల రఘు, సందమల్ల నరేష్, యాకన్న, జంగ అనిల్, పిట్టల రమేష్, విష్ణు, ఆరూరి రాజు, నగేష్, జంపన్న, బుర్ర గడ్డ రవి, గుమ్మడి జలపతి లతో కలిసి ఆవిష్కరించారు.



## వికాస తరంగిణి సభ్యులకు యోగాపై అవగాహన

తొర్రూరు, జూన్ 11 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తొర్రూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్ సారధ్యంలో యోగా శిక్షకులు మురళీకృష్ణ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నిర్దేశించిన కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా బుధవారం ఉదయం వికాస తరంగిని సభ్యులకు అవగాహన కల్పిస్తూ నేర్పించి వారితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి కిరణ్ కుమార్ తో బాటు యోగా శిక్షకులు మురళీకృష్ణ 35 రకాల ఆసనాలను నేర్పారు. యోగ విశిష్టతను తెలుపుతూ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో రోగాలు ఒక భాగంగా చేసుకొని అలవారించుకోవాలని ప్రాణాయామం వజ్రాసనం లాంటి ఆసనాలు మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఆసనాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి తోరూర్ కోఆర్డినేటర్ గీతారెడ్డి, డాక్టర్ కె యాదగిరి రెడ్డి ,సత్యనారాయణ ,నాళ్ల కృష్ణమూర్తి,ఇమ్మడి రాంబాబు,డాక్టర్ రామారావు ఉపేందర్ రావు, ప్రసూన ,రేణుక ,శ్రీదేవి, అనురాధ ,శశికళ , జమున, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 49 వేలు, క్వింట బియ్యం అందజేత

తొర్రూరు జూన్ 11 వాయిస్ టుడే: తొర్రూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుకుంట్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రూ.49 వేలు, కింట బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిల సహకారంతో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. నరసయ్య మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్**



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 11 : ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ ఓసిటి లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్ నాయకుల తాటకు చప్పులకు భయపడేది లేదని బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న ఏ ఒక్క పేదవాడికి న్యాయం జరగలేదని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణ లో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరుపేదల కన్నీళ్లను తుడిచేందుకు ఇందిరమ్మ ప్రభుత్వకృషి చేస్తుందని మాజీ అయన అన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవకులు చావకులు చేస్తున్నారని వారి తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని కొండా దంపతులు వరంగల్ తూర్పు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకుతో కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందం

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు అతి పెద్ద శాలరీ అకౌంట్ ప్యాకేజ్ అమలు**

**పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈఓ అండ్ ఎండీ అశోక్ చంద్ర**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11 : నేటి నుంచి అమలులోకి రానున్న ప్రమాద బీమా పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుండగా సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలల పరిశుభ్రతపై పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణా కార్యక్రమం

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూన్-11 వాయిస్ టుడే:: జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం మండల స్థాయిలోని ప్రాథమిక, ప్రాథమికొన్నత ఉన్నత పాఠశాలలో పని చేయుచున్న పారిశుధ్య కార్మికులకు పాఠశాలల పరిశుభ్రతపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్లు, వాష్ రూమ్ లు, కారిడార్లు, మెట్లు, ఆటస్థలాలు, సిబ్బంది గదులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అదే విధంగా రోజుకు కనీసం రెండుసార్లు టాయిలెట్లను శుభ్రం చేయాలని సూచించారు.పారిశుధ్యానికి అవసరమైన సామాగ్రి చీపుర్లు, బకెట్లు, చేతి తొడుగులు, చెత్త సంచులు, చెత్తడబ్బాలు మొదలగునవి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ సమావేశంలో సుల్తానాబాద్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యస్ రత్నాకర్ రెడ్డి మండల ఆర్.పి. ఎ. కిషన్, సి.ఆర్.పి.లు సదానందం రామచంద్రం ప్రియాంక, ఎమ్ ఐ స్ కో ఆర్డినేటర్ ప్రియాంక పాల్గొన్నారు.




## స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిదెందుకు ప్రజలు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-11 వాయిస్ టుడే: మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు సుగ్లా%శీ%పల్లి శ్రీరాములపల్లి లో వంద రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్, మిషన్ భగీరథ మంచినీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్,ఏ.ఇ. రాజ్ కుమార్,సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, మంచినీటి సరఫరా సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు..

## సుల్తానాబాద్ ఎంపీ వంశీకృష్ణకు ఘనంగా స్వాగతం, సన్మానం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-11 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సుల్తానాబాద్ పట్టణం మీదుగా వెళుతున్న సందర్భం గా బుధవారం సుల్తానాబాద్ పట్టణం లో పెద్దపెల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి శంకర్ ఆధ్వర్యంలో ఎంపీ కి ఘన స్వాగతం పలికారు, శాలువాలు కప్పి పూలమాలల తో ఘనంగా సన్మానించారు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ తండ్రి చెన్నూరు శాసనసభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి కి మంత్రి పదవి రావడం పట్ల ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు ముస్త్యాల రవీందర్, ఎండి, ముస్తఫా, అమినో ద్దీన్ నన్ను , దొడ్ల దేవేందర్ పటేల్ , రామ్మోహన్ , కనుకుంట్ల శ్రీనివాస్, చొప్పరి రాజలింగు, మల్యాల కరుణాకర్, చొప్పరివెంకటేష్, సాయి, కిరణ్, స్వామి, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలోనే ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా అమరవరం ప్రాథమిక పాఠశాల ఎంపిక




హుజూర్ నగర్ జూన్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మంగళవారం రోజు సూర్యాపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో జరిగిన బడిబాట రివ్యూ మీటింగ్ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను చక్కటి పనితీరు మరియు విద్యార్థుల ప్రగతిని రూపొందించినందుకు గాను సూర్యాపేట జిల్లాలోనే అమరవరం పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉత్తమ పాఠశాలగా తృతీయ స్థానం పొందింది. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ,మండల విద్యాధికారి సైదా నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ సమక్షంలో పాఠశాల హెచ్ఎం శానం గోవర్ధన్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా మెమొంటో, సన్మాన పత్రములతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం చాలా చక్కగా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నారని, బోధన, బోధ నేత అంశాలు, వసతులు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు బడిబాట కార్యక్రమాన్ని కూడా చాలా సక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు .మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఈ సందర్భంగా వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ్ కుమార్, పురుషోత్తమ రావు, సోమశేఖర్, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వజ్రమ్మ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో రాచర్ల తిమ్మాపూర్, దుమాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఇసుకకు ఎక్కడ ఇబ్బంది రాకుండా చూస్తున్నామని అన్నారు రెవెన్యూ సిబ్బంది కూడా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అందించడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడారు. తమకు పది సంవత్సరాల కల నెరవేరిందని లబ్ధిదారులు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తో సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఆమె వెంట వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు పడగల రవీందర్, బాబు, దేవేందర్, తేజ, శ్రీనివాస్, సతీష్, తదితరులు ఉన్నారు.




## అనుభవదారులుగా ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలి

### సిపిఎం మండల కమిటీ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11 : బుధవారం లక్ష్మీదేవి పల్లి సిపిఎం పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ సమావేశం సి.పి.యం పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కొబల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి మాట్లాడుతూ మండలాల్లో ఉన్న భూ సమస్యలు మన తెలంగాణా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి లో అనుభవదారులుగా ఉన్న ప్రతి రైతులకు ఇటువంటి డాక్యుమెంటు లేకుండా ఉన్న వాళ్లకు కూడా పట్టా ఇవ్వాల్సిందిగా సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది అట్లాగే అంబ సత్రం భూమి అనుభవదారులుగా లో ఉన్న రైతులకు మ్యానువల్ పహాణి ఇచ్చి వాళ్ళ కు బ్యాంకు లోన్స్ కల్పించాలని కోరాడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకుడు కామ్రేడ్ అనవరపు సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులందరి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొరాడం జరిగింది. సమావేశానికి కామ్రేడ్ గిరిజన సంఘం జిల్లా నాయకుడు వాంకుడోత్ అమర్ సింగ్ధారావత్ వెంకన్న బట్టు వెంకటేశ్వర్లు మేళ్ళ నాగేశ్వరావు స్రవంతిఎల్ కుమార్ పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### భద్రాచలం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11: బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు స్వప్న,రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు బజార్ సింగరేణి స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొన్న సింగరేణి అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 11: కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ఏరియాలో సింగరేణి స్థలంలో అనుమతి లేకుండా వ్యాపారస్తులు కూరగాయల దుకాణాల కోసం అక్రమం గా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా జేసీబీ తో త్రవ్వకాలు మొదలుపెట్టగా ఎస్టేట్ సెక్యూరిటీ సిబ్బంధి అడ్డుకొన్నారు. ఈ సంధర్భం గా ఎస్టేట్ అధికారులు సెక్యూరిటీ సిబ్బంధి సంబంచిత కూరగాయల వ్యాపారస్తులతో సింగరేణి స్థలములలో ఎస్టేట్ అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, అలా కాకుండా ఎవరైనా అక్రమ నిర్మాణాలు కట్టినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదే విధముగా అట్టి నిర్మాణాలను కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్టేట్స్ అధికారులు మోహన్ రావు, సర్వేశ్, శ్రీనివాస్, భువనేశ్వరి, ఎస్%డ%పిసి జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, జమేదార్ భాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-11 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన, పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు గౌడ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..





## ఉద్యమకారుల, ఉద్యమ కళాకారుల హామీలను త్వరలో పరిష్కరించాలని రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి రాజన్నకు పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం TUF కళాకారుల విభాగం పక్షాన దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కులను చెల్లించడం జరిగినది. తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాఎం చీమ శ్రీనివాసరావు పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఉద్యమకారుల ఉద్యమ కళాకారులకు హామీ ఇచ్చిన అంశాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరణ దిశగా అడుగులు వేయాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి రావాలని కోరుతూ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి మొక్కులు ఉద్యమకారులు చెల్లించనైనదని అన్నారు. కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి కళాబంధువుగా మారాలని కోరుచున్నామని ఈనెల 14,15 తేదీలలో జరుగు మహా చండీయాగం కరీంనగర్ తపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు 33 జిల్లాల కళాకారుల ప్రతినిధులందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉద్యమ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, డాన్స్ మాస్టర్ గంగ శ్రీకాంత్, కళాకారులు మిద్దె వినీత్, వెదిరే రవి, మామిండ్ల సత్తయ్య, ఎర్ర రవిరాజు, బండ రాయమల్లు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## కోడెలను పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటాం : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### వ్యవసాయ అవసరాలకు మాత్రమే కోడెలను వినియోగించాలి

### తిప్పాపూర్ గోశాలలో 190 జతల కోడెల పంపిణీ

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: గోశాలలో పంపిణీ చేసే కోడెలను పక్కదారి పట్టిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 190 జతల కోడెలను 380 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఘనంగా కర్ణాటక ఏరువాక పౌర్ణమి వేడుకలు

### తెలంగాణ మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్

హైదరాబాద్, జూన్ 11(వాయిస్ టుడే): కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాయచూర్ మాజీ ఎమ్మెల్యే మున్నూరుకాపు రాష్ట్ర నాయకులు అవుజ పాపిరెడ్డి పిలుపు మేరకు ముఖ్య అతిధులుగా తెలంగాణ మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ రజనీకాంత్ సంఘాని, మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, దాదె వెంకట్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో ఎడ్ల పంధాలు, కుస్తీ పోటీలు, భరతనాట్యం, ఆటల పోటీలు, క్రికెట్ పోటీలు, వ్యాసరచన పోటీలు, కబడ్డీ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి మాట్లాడుతూ రాయచుర్ జిల్లాలో ఎరువాక పౌర్ణమి సందర్భంగా గత డెబ్బై సంవత్సరాల నుండి ఉత్సవాలు ఒక గ్రామంతో మొదలుకొని చుట్టు ప్రక్కల జిల్లా వరకు ప్రజలు ఐదు రోజులు నిర్వహిస్తామని తెలిపారు. డా. కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి కి మరియు రాయచుర్ జిల్లా మున్నూరుకాపు కుల బాంధ్యులకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా మున్నూరుకాపు కులవృత్తి వ్యవసాయం అదారితం ఎడ్ల పంధాలు నిర్వహించడం రైతులకు కొత్త ఉత్సాహం ఇస్తుందని అన్నారు. గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ రజనీకాంత్ సంఘాని మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలను చూస్తుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తువచ్చాయాని అన్నారు. అమెరికా లో ఆగస్టు లో జరిగే మున్నూరుకాపు మహాసభ కార్యక్రమం నికి రాయచుర్ మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి కి మరియు జిల్లా లోని అన్ని రంగాల్లో ఉన్న వారికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పాటల అమర్నాధ్ పటేల్, పెన్ టీమ్ సభ్యులు పిఎల్ఎన్ పటేల్, బిల్వకంటి శ్రీనివాస్, తింపూర్ సాయినాథ్ రెడ్డి, సత్య రఘుపాల్, బండి శివరాం రెడ్డి, ఐజా అశోక్ తదితరులు పాల్గొన్నారు.







# వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నీటిపారుదల ప్రాజెక్టులను క్షేత్ర స్థాయిలో టెక్నికల్ టీంతో కలిసి తనిఖీ

**చేసిన కేంద్ర బృందం అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ %డ% టెక్నికల్ టీమ్**

**జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు. 2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టేందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండు తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు.

సమావేశం పిదప జిల్లా కలెక్టర్, కేంద్ర అధికారుల బృందంతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదిర బ్రిడ్జిపై పొంచివున్న ప్రమాదం



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట సిరిసిల్ల ప్రధాన రహదారిలోని పదిర బ్రిడ్జి గుంతల మయంగా మారింది. ఆ మార్గంలో ప్రతి రోజు వందలాది వాహనాలు నడుస్తుంటాయి. వాహనదారులు ఆద మారిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అక్కడ ప్రమాదం పొంచి ఉన్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గత కొన్ని నెలల క్రితం ప్రమాదాన్ని గుర్తించిన ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు జనం కోసం జర్నలిస్టులు అనే నినాదం తో శ్రమదానం చేసి గుంతను పూడ్చి ప్రమాదాన్ని నివారించే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అదే స్థానంలోనూ, మరికొన్ని చోట్ల గుంతలు పడ్డాయి. అధికారులు, నాయకులు వెంటనే స్పందించి బ్రిడ్జిపై గుంతలు పూడ్చి ప్రయాణికులకు ప్రమాదం జరుగకుండా నివారణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

## బి ఆర్ కె భవన్‌కు తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: అధినేత కేసిఆర్ కు సంఘీభావం తెలిపేందుకు ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి ఆధ్వర్యంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు పందిర్ల పరుశరామ్ గౌడ్, హసన్, ఎనగందుల నర్సింలు, జంగిడి సత్తయ్య, మీసం రాజం, గుండాడి వెంకట్ రెడ్డి, బాధ రమేష్, నల్ల మందు బాలయ్య, తదితరులు వెళ్ళారు.

